అరుణాచలం గురుపౌర్ణమి గిరిప్రదక్షణకు ప్రత్యేక బస్సులు

కావలి, జూన్ 29 ప్రభాతవార్త కావలి ప్రాంత ప్రజల చిరకాల కోరిక మేరకు ప్రతి పౌర్ణమికి అరుణాచలం గిరిప్రదక్షణకు వెళ్లే భక్తులు, యాత్రికుల సౌకర్యార్థం ప్రత్యేక ఆర్టీసి బస్సులు నడుపుతున్నట్లు కావలి ఆర్టీసి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. ఈసారి గురుపౌర్ణమి రద్దీ దృష్ట్యా జులై 2వ తేదిన రెండు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు.

ఈ బస్సులు జులై 2వ తేది ఉదయం కావలిలో బయలుదేరి రాత్రికి అరుణాచలం చేరుతాయన్నారు. గిరిప్రదక్షణ అనంతరం తిరిగి 3వ తేది సాయంత్రానికి బస్సులు కావలికి చేరుతాయన్నారు. ఈ సర్వీసులకు సీటు రిజర్వేషన్ చేయడం ప్రారంభించామని తెలిపారు. అందుచేత గిరిప్రదక్షణకు వెళ్లే కావలి ప్రాంత ప్రజలు, భక్తులు ముందుగా రిజర్వేషన్ చేయించుకోవాలని ఆయన కోరారు.

వైభవంగా ఏకాదశి వేడుకలు

చేజర్ల,జూన్29ప్రభాతవార్త: చేజర్ల మండలం ఏటూరులో గురువారం ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం నుంచే పాండురంగ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . ప్రతి ఏటా ఏకాదశి వేడుకలను మూడురోజులపాటు ఈ గ్రామంలో నిర్వహిస్తుండడం ఆనవాయితీ. మొదటిగా 1964లో ఈ గ్రామంలో ఏకాదశిని పురస్కరించుకొని అగ్నిగుండ మహోత్సవాన్ని నిర్వహించారు .అప్పట్లో మహంకాళి రామశేషయ్య భక్తప్రహ్లాద బిరుదాంకితుడు మొదటిగా ఈ గ్రామంలో ఏకాదశి పర్వదినాన పాండురంగస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అగ్నిగుండ మహోత్సవాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం నారపరెడ్డి రమణారెడ్డి, సోమవరపు జయరామిరెడ్డిల ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను నిర్వహించారు. పండరిభజనలు చెప్పే గురువులను కూడా ఏకాదశి సందర్భంగా స్మరించుకోవడం ఆనవాయితీ. అగ్నిగుండం ప్రారంభమై ఆరుదశాబ్దాలు పూర్తవుతున్న సందర్భంగా మహిళలు ప్రత్యేకంగా కోలాట ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు.

నెలరోజులుగా కఠోరదీక్షతో పండరిభజన, కోలాట నృత్యాలు నేర్చుకొని గురువారం రాత్రికి పండరిభజనలు వేసి శుక్రవారం తెల్లవారుజామున అగ్నిగుండ ప్రవేశాన్ని నిర్వహించనున్నారు. పండరిభజన గురువు ఆదూరుపల్లికి చెందిన చీర్ల శీనయ్యదాసు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ధ్వజాన్ని రంగురంగుల విద్యుద్దీప కాంతులతో శోభాయమానంగా అలంకరించారు. బుధవారం రాత్రి పండరి భజన భక్తులంతా కంకణాలను ధరించి గురువారం ఉదయం పెన్న స్నానమాచరించి పాండురంగని సేవలో నిమగ్నమై ఉన్నారు. తెల్లవారుజామున జరగనున్న అగ్నిగుండప్రవేశం పూర్తయ్యేవరకు ఉపవాస దీక్షలోనే పాండురంగని భజనలు నిర్వహిస్తారు. గ్రామస్తులంతా భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలకు హాజరయ్యారు. శుక్రవారం పాండురంగస్వామి గ్రామోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామస్తులు అందరూ కలసి ఆరుదశాబ్దాలు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక శ్రద్ధతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

వేడుకగా తొలిఏకాదశి వేడుకలు

బుచ్చి జూన్ 28 ప్రభాతవార్త తొలిఏకాదశ పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో భక్తులు పోటేత్తారు. శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి అవతారంలో ఉన్న శ్రీమహావిష్ణువును చూసి తరించారు. ఆషాడశుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశ అని అంటారు.అలాగే శయన ఏకాదశి అని కూడా అంటారు. ఈఏకాదశ నుండి శ్రీమహావిష్ణువు 4 నెలలు పాటు యోగ నిద్రలో ఉంటారని చెబుతున్నారు. విష్ణుమూర్తికి అత్యంత ప్రీతిపాత్రమైనది తొలి ఏకాదశి, మండలంలోని వైష్ణవ ఆలయాలన్ని ఏకాదశికి ముస్తాబు అయ్యాయి.ఏకాదశ రోజు ఎవ్వరు విష్ణు మూర్తికి పూజచేస్తే ఆయనకు అంత ప్రీతిపాత్రుడని పెద్దలు చెబుతున్నారు.ఏకాదశ రోజు ఎవ్వరు ఉపవాసం ఉంటే వారికి మంచి జరుగుతుందని చెబుతున్నారు.తొలిఏకాదశ రైతులకు ఎంతో ముఖ్యమైన రోజు అని పెద్దలు వ్యాఖ్యానిస్తున్నారు.ఏకాదశ రోజు శ్రీమహావిష్ణువు ముందు పిండిదీపారధన చేస్తే మంచిది. ఏకాదశరోజు గోవిందనామస్మరణ చేయడం చాలా మంచి జరుగుతుంది.. ఓం నమో వేంకటేశాయ... అంటు భక్తులు ఏకాదశరోజు ఏరువాక సాగించి వ్యవసాయ పనులు ప్రారంభించడం ఆనవాయితీ.బుచ్చిరెడ్డిపాలెం టౌన్‌లోని శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో భక్తులు పెద్దఎత్తున స్వామి వారిని దర్శించుకున్నారు.

జొన్నవాడ కామాక్షితాయి సన్నిధిలో కోటికుంకుమార్చన మహాయజ్ఞం కరపత్రాలు విడుదల

బుచ్చి జూన్ 29 ప్రభాతవార్త పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి కోటి కుంకుమార్చన మహాయజ్ఞం కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలను ఏకాదశ పర్వదినం పురస్కరించుకొని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి స్వగ్రహం నందు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ లక్ష్మీ పుట్టా సుబ్రమణ్యంనాయుడు మాట్లాడుతు జులై 19 నుండి 29 వరకు 11 రోజులుపాటు కంచికామకోటి పీఠాదిపతులు శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతీ స్వామి ఆశీస్సులతో,కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సహకారంతో దాతల దాతృత్వంతో ఈకార్యక్రమాన్ని నిర వ్హిసు్తన్నట్లు తెలిపారు.ఇటీవల శ్రీశ్రీశ్రీ విజయేంద్రసరస్వతీ స్వామి ఆశీస్సులతో మహాకుంభాభిషేకం నిర్వహించడం జరిగింది.దానితోపాటు కోటికుంకుమార్చన కూడా నిర్వహిస్తే మంచిదని స్వామి వారు చెప్పడంతో ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గోని స్వామి అమ్మవార్లను దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.ఈకార్య క్రమంలో ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, ట్రస్టుబోర్డు మెంబర్లు తిరుమూరు సుప్రజ, బట్టేపాటి విజయమ్మ, గుమ్మా రఘురామయ్య, ఆమూలూరు విమల, గుంటూరు కామేశ్వరీ, కాగొల్లు పద్మ, ఆలయ అర్చకులు వేదపండితులు పాల్గోన్నారు.

చైతన్య రథయాత్ర విజయవంతం చేయండి

ఉదయగిరి జూన్ 29 ప్రభాతవార్త ఉదయగిరి మండల గంగిరెడ్డిపల్లి గ్రామంలో గల తమ నివాసంలో మాజీ ఎఎంసి చైర్మన్ , మన పౌండేషన్ అధ్యక్షులు మన్నేటి వెంకటరెడ్డి తెలుగుదేశం పార్టీనాయకులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 30 వ తేది కొండాయపాలెం పంచాయితీలో భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్రను మాజీ ఎమ్మేల్యే బొల్లినేని రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే మరలా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని అందుకు ప్రతి టిడిపి కార్యకర్త కష్టపడి పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఎంపిటిసి కుమార్, సర్పంచ్ వరలక్ష్మీ,తెలుగుదేశం నాయకులు ఓబుల్‌రెడ్డి,నారాయణరెడ్డి,కొండాయపాళెం పంచాయితీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గోన్నారు.

మోటార్లు, పెన్సింగ్ ధ్వంసం

వరికుంటపాడు,జూన్29,ప్రభాతవార్త:దేశానికి వెన్నెముక లాంటి రైతన్నలపాలిట కొంతమంది సైకోలు తీవ్రనష్టాన్ని చేకూరుస్తు శాపాలుగ మారుతున్నారు.మండలంలోని కృష్ణంరాజుపల్లి,కృష్ణగాందివురం గ్రామాలలో రైతులకు సంబందించి పొలాల్లో వున్నటువంటి బోర్లను కోసివేయడం,పెన్సి ంగ్‌రాళ్ళను ధ్వంసంచేస్తున్నారు.ఈప్రక్రియ 2021నుంచి ప్రారంభమై నేటికిసైతం కొనసాగుతున్నా రైతన్నలు ఫిర్యాదులు చేసిన చర్యలు శూన్యంగ మారాయి.కృష్ణగాందివురానికి చెందిన అట్లూరి వెంకటరాజు పొలంలో వేసినటువంటి 100పెన్సి ంగ్ రాళ్ళను ధ్వంసంచేసి బోరు మోటారును బావిలో పడేలా కోసివేశారు.కీర్తిపాటి రామరాజు అనే రైతుకు చెందిన 60పెన్సి ంగ్ రాళ్ళను ధ్వంసంచేశారు.కీర్తిపాటి అనంతరాజుకు చెందిన పొలంలోని 80 రాళ్ళను,పందిటి వెంకటరాజు 8రాళ్ళు,కొండూరు వెంకటసుబ్బరాజు 50 రాళ్ళతోపాటు మోటారునుసైతం కోసివేశారు.కృష్ణంరాజుపల్లె గ్రామానికి చెందిన వేంపల్లి వెంకటసుబ్బయ్య అనే రైతుకు చెందిన 150బత్తాయి మొక్కలను మే15వతేదీన నరికివేయగ అంతకుమునుపే 70పెన్సి ంగ్ రాళ్ళను ధ్వంసంచేశారు.వేంపల్లి శ్రీనివాసులకు చెందిన 19రాళ్ళను, సూర్యరాజు వెంకటేశ్వర్లరాజు బోరును కోసివేశారు.ఇలా రైతన్నలపాలిట శాపంగ సైకోలు వ్యవహరిస్తు లక్షలాది రూపాయలను నష్టపరుస్తున్నారు.వీటిపై అనేకమార్లు పోలీసులకు ఫిర్యాదుచేసి అనుమానితులను సామాచారం పోలీసులకు తెలుపగ అనుమానితులను స్టేషన్‌కు పిలిపించిన పోలీసులు వెంటనే వదలివేయడంతో ఆవ్యక్తి తరువాతరోజే అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారు వీరిని ప్రభాతవార్త సంప్రదించగ అట్లూరి వెంకటరాజు అనేరైతు మాట్లాడుతు తమకు ఎంతో నష్టంచేకూరుస్తు మానసిక అనందాన్ని పొందుతున్న ఆసైకోలపై వారిని ఉసిగొల్పుతున్న అజ్ఞాత వ్యక్తులను సైతం పట్టుకొని శిక్షించాలని కోరుచున్నారు.తామిచ్చిన ఫిర్యాదులపై సి.ఐ,ఎస్.ఐవచ్చి నామమాత్రంగానే దర్యాప్తుచేశారేతప్ప నిందితులను పట్టుకోలేదని విలపించారు.కాల్‌డేటా తీస్తామని వ్యక్తులను పట్టుకుంటామని కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.పోలీసులకు ఫిర్యాదుచేసిన మరునాడే ఆసైకోలు మరింత రెచ్చిపోయి విద్వంసాలకు పాల్పడుతున్నారని కాబట్టి జిల్లా వున్నాతాదికారులు స్పందించి తమపాలిట శాపంగా మారిన సైకోల భరతం పట్టాలని మరోకరైతు నష్టపోకముందే నిందితులను కఠినంగ శిక్షించాలని కోరుచున్నారు.

అల్లూరులో గడపగడపకు మన ప్రభుత్వం

అల్లూరు, జూన్ 29 ప్రభాతవార్త అల్లూరులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని గురువారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేపట్టారు. అల్లూరు వినాయకనగర్‌లో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు అందజేసి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి జగనన్న ప్రభుత్వం నవరత్నాలలో భాగంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికలలో జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అల్లూరు తహశీల్దార్ చంద్రశేఖర్, కమిషనర్ ఫణికుమార్, పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్,ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, వైసిపి మండల అధ్యక్షులు దండా కృష్ణారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, ఉస్మాన్ షరీఫ్, మేడా కృష్ణారెడ్డి, నిమ్మల భాస్కర్, బత్తుల మోహన్‌రెడ్డి, భక్తవత్సలరెడ్డి, మేడా నిరంజన్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

చెరువులో గ్రావెల్ తరలింపును అడ్డుకున్న గ్రామస్తులు

బిట్రగుంట, జూన్ 29 ప్రభాతవార్త బోగోలు మండలంలో అనుమతి లేకుండా అక్రమంగా గ్రావెల్ తరలిపోతూనే వుంది. బుధవారం రాత్రి కడనూతల చెరువులో గ్రావెల్‌ని జెసిబిల ద్వారా తవ్వకాలు జరిపి ట్రాక్టర్లతో తరలిస్తుండగా కడనూతల గ్రామస్తులు గ్రావెల్ టిప్పర్లను అడ్డుకున్నారు. దీంతో గ్రావెల్ తరలించే వారికి, గ్రామస్తులకు కొంత వాగ్వివివాదం జరిగింది. గ్రావెల్ చెరువులో తవ్వకాలు జరిపితే ప్రమాదాలు జరుగుతాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

దళారీ వ్యవస్థ లేకుండా ప్రభుత్వ పథకాలు అందజేత

కలువాయి జూన్ 29 ప్రభాతవార్త మధ్యవర్తులు,దళారీవ్యవస్థ,లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమపథకాలను నేరుగా వారికి చేరే విధంగా మంచి పరిపాలన సాగిస్తున్నారని వెంకటగిరి నియోజవకర్గ సమన్వయకర్త నేదురుమల్లిరాంకుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని నూకనపల్లి పంచాయితీ పరిధిలోని ప్రాంతాలకు గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డితో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు.గడగడకు వెళ్లి లబ్దిదారులు పొందిన లబ్దికరపత్రాలను వారికి అందజేసి ఏ మేర సంక్షేమపథకాలు వారి అందేయో తెలుసుకున్నారు. గత ప్రభుత్వాలలో మధ్యవర్తులు దళారీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలు పక్కదారి పట్టేవని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నేరుగా

లబ్దిదారులకు అందే విధంగా పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. అదే విధంగా పాదయాత్రలో ఇచ్చిన హామిలు నెరవేర్చే దిశగా నవరత్నాలు అమలు చేస్తున్నారని,ఇచ్చిన మాటకు కట్టుబడి పరిపాలన కొనసాగిస్తున్నారని ప్రశంసించారు.గత ప్రభుత్వం హయాంలో అభివృద్ధి శంకుస్థాపనలకే పరిమితమైందని ఎద్దేవ చేశారు.రానున్న ఎన్నికలలో జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి మరోసారి అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ముందుగా గ్రామంలోకి వచ్చిన ఆయనకు అభిమానులు కార్యకర్తలు పెద్దఎత్తున బాణాసంచి కాలుస్తు స్వాగతించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి,వైస్ ఎంపిపి పంగా పెంచలనరసారెడ్డి, సొసైటీ అద్ యక్షులు చల్లా సుబ్బరామిరెడ్డి,పలుశాఖల అధికారులు గ్రామ సర్పంచ్ సుంకు మౌనిక,ఎంపిటిసి వద్దిబోయిన ప్రభావతమ్మ,మండల సచివాలయాల కన్వీనర్ మాదాన్ యజ్ఞవన్, వైస్ సర్పంచ్ కేతా నరసింహారెడ్డి,పార్టీ సీనియర్‌నాయకులు,సుంకు వెంకటకృష్ణయ్య,దశరదరామిరెడ్డి,రాకేష్,మస్తానయ్య ,చిన్నయ్య,పార్టీకార్ యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

ఘనంగా అనకర్ల కేశవులు 15 వ వర్ధంతి వేడుకలు

కలువాయి జూన్ 29 ప్రభాతవార్త విశాఖపట్టణం సరిహద్దులలో బలిమెల నక్సలైట్ల కాల్పులలో అమరుడైన గ్రైహౌండ్ కానిస్టేబుల్ అనకర్ల కేశవలు 15 వవర్ధంతి వేడుకలు గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద కుటుంబసభ్యులు,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేంద్ర మాట్లాడుతు పోలీస్‌శాఖలో అనకర్ల కేశవలు చేసిన సేవలు మరవలేనివని అమరుడైన కేశవులకు ఘన నివాళులర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంఇఒ ఎం బాలకృష్ణారెడ్డి,డాక్టర్ ఓబుల్‌రాజు,ఆర్ఎంపి వైద్యులు నరసింహులు,సిఆర్పి నాగేశ్వరరావు,కేశవుల తల్లిదండ్రులు,పాల్గోన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి..మరో మహిళకు తీవ్ర గాయాలు

కావలి, జూన్ 29 ప్రభాతవార్త కావలి పట్టణం చెన్నాయపాళెం క్రాస్‌రోడ్స్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా మరో మహిళ తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతుంది.

వివరాలు ఇలావున్నాయి. కావలి ఉత్తరశివారులోని చేవూరు రామదూత ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న తన బిడ్డను చూసేందుకు కావలి రూరల్ మండలం కొత్తపట్నంకు చెందిన కాటంగారి

పద్మావతి, కావలి శాంతినగర్‌కు చెందిన నాగమణి, అక్కడ చదువుతున్న ఆమె బిడ్డను చూసేందుకు స్కూటిపై వెళ్లింది. అక్కడి నుండి తిరుగు ప్రయాణంలో నాగమణి స్కూటిలో కాటంగారి పద్మావతి కూడా బయలుదేరింది. చెన్నాయపాళెం క్రాస్‌రోడ్స్ వద్ద ఈ స్కూటిపై రోడ్డు ప్రమాదంలో చిక్కుకుంది. ఈ సంఘటనలో అక్కడికక్కడే పద్మావతి మృతి చెందగా నాగమణి వైద్యశాలలో చికిత్స పొందుతుంది. రూరల్ ఎస్ఐ సుమన్ సంఘటన ప్రదేశానికి పోలీస్ సిబ్బందితో వెళ్లి వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు. కావలికి వస్తున్న మహిళలు ప్రయాణిస్తున్న స్కూటిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతోనే ఈ ప్రమాదం సంభవించిందా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జగనన్న సురక్ష సర్వే పక్కాగా అమలు చేయాలి

సైదాపురం జూన్ 29 ప్రభాతవార్త ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష సర్వే పక్కాగా అమలు చేయాలని జడ్‌పి సి.ఇ.ఒ బి. చిరంజీవి తెలిపారు.

మండల పరిధిలోని చాగణం సచివాలయంలో జగనన్న సురక్ష సర్వే ప్రక్రియను గురువారం ఆయన పరిశీలించారు.ఈ సందర బ్ంగా ఆయన మాట్లాడుతు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రతి సమస్య పరిష్కరాం అవుతుందని తెలిపారు.

అధికారులు సచివాలయ ఉద్యోగులు వాలింరీలు బాధ్యతగా ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సురక్ష సర్వే

పక్కాగా అమలు చేయాలని సూచించారు. ఈ సర్వే ద్వారా కుల,నివాస,ఆదాయ,జనన,మరణ,వివాహ దృవీకరణ పత్రాలు భూ కొనుగోలు ఆనలైన్‌లో నమోదు,మార్పులు,చేర్పులు ఆదార్‌అప్‌డేట్,కుల గుర్తింపు కార్డులు,రేషన్‌కార్డు తదితర సేవలను ఈకార్యక్రమం ద్వారా ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.

జగనన్న సురక్ష సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట ఎంపిడిఒ మీసాల వెంకటేశ్వర్లు, ఎంఇఒ దయాకర్‌రావు ,పంచాయితీ కార్యదర్శి సుమలత, తదితరులున్నారు.

రైల్లో ప్రయాణిస్తూ గుండెపోటుతో వ్యక్తి మృతి

కుప్పంరూరల్, జనవరి 29 ప్రభాతవార్త

రైలులో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తికి గుండెపోటు రాగా ఆస్పత్రికి తరలించే లోపు మృతి చెందాడు. ఈసంఘటనకు సంబంధించి వివరాలిలా.. తమిళనాడు రాష్ట్రం వాలాజ పట్టణంకు చెందిన పరశురాం గురువారం చెన్నై - బెంగళూరు బృందావన్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్నాడు. ఒక్కసారిగా అతను తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. దీంతో కుప్పం రైల్వే స్టేషన్‌లో అతన్ని దించాక చికిత్స నిమిత్తం 108లో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతను మృతి చెందాడు.

నేడు పట్టుబడిన వాహనాల వేలం

కుప్పం, జనవరి 29 ప్రభాతవార్త

వివిధ ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడిన వివిధ వాహనాలను శుక్రవారం మధ్యాహ్నం 12గంటలకు స్థానిక సెబ్ స్టేషన్‌లో వేలం వేయనున్నట్లు సెబ్ సిఐ కిషోర్‌కుమార్ తెలిపారు. ఆసక్తిగల వారు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలని మిగతా వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

ఉపాధి పనులు చేస్తూ కూలీ మృతి

తవణంపల్లె, జూన్ 29 ప్రభాతవార్త:

ఉపాధి హామీ పథకం పనులు చేస్తూ తీవ్ర అస్వస్థతకు గురై కూలీ మృతి చెందిన సంఘటన మండలంలో గురువారం ఉదయం చోటు చేసుకుంది. సంఘటనకు సంభందించి వివరాలిలా వున్నాయి. మండలంలోని టి.పుత్తూరు గ్రామానికి చెందిన కె.ఈశ్వరి(47) అనే మహిళ గ్రామస్థులతో కలసి ఉపాధి పనులకు వెళ్ళింది. ఈమేరకు మారేడులపల్లె చెరువుకు నీరందించే పీడర్ చానల్‌లో మట్టి తీస్తుండగా తీవ్ర అస్వస్థతకు గురైంది. దీనితో ఆమెను చికిత్స నిమిత్తం వెంటనే వెంట వున్న కూలీలు తవణంపల్లె పీహెచ్‌సీకి తరలించారు. అయితే పరిస్థితి విషమంగా వుండడంతో మెరుగైన వైద్యం కోసం చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది.

రూ.7 కోట్లకు ఐపి

గంగవరం,జూన్ 29 ,ప్రభాతవార్త :

చిట్టీల వ్యాపారంతో అమాయక ప్రజలకు టోకర పెట్టి సుమారు రూ.7 కోట్లకు ఐపి పెట్టడంతో మండలంలో కలకలం రేగింది.వివరాల్లోకి వెళ్ళితే..మండలంలోని కీలపట్ల పంచాయితీ నలసానిపల్లె గ్రామానికి చెందిన జి.సుబ్రమణ్యం కుమారుడు జిఎస్ శంకరయ్య అనే వ్యక్తి గత కొంత కాలంగా తమ గ్రామంలో,పలమనేరు పట్టణం బజారు వీధిలో ఓ గదిలో అద్దెకు ఉంటూ చీటీలను నిర్వహించేవాడు.శంకరయ్య ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రతి నెల రూ.5 లక్షలు.రూ.10 లక్షలు,రూ.15 లక్షలు,రూ.20 లక్షలు చీటీలను నిర్వహించేవాడు.అతనికి గ్రామంలో,పలమనేరు పట్టణంలోను సొంత భవనాలు ఉండడంతో చాలా మంది అమాయకులు నమ్మకంతో అతని వద్ద చిట్టీలు వేశారు.నలసానిపల్లె,పలమనేరు,తమ్మిరెడ్డిపల్లె,గ్రామాల వారే కాక కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఎందరో తమ కూతురు పెళ్లి కోసం కొందరు,కోడుకు చదువు కోసం కొందరు,సొంతిటి నిర్మాణం కోసం మరి కొందరు ఇలా చీటీలు వేశారు.చిట్టీల గడువు పూర్తి అయినా డబ్బులు ఇవ్వకుండా నెలలు తరబడి తిప్పుకుంటూ కాలయాపన చేశాడని,ఈ నేపథ్యంలో 20 రోజుల క్రితం చిట్టీల నిర్వాహకుడు రాత్రికి రాత్రే భార్య పిల్లలతో సహా గ్రామం నుండి ఉడాయించాడు.దీంతో బాధితులు లబోదిబోమంటు పోలీసులను ఆశ్రయించారు.కుటుంబమంత కూలీనాలీ చేసుకొని కడుపుకట్టుకొని తమ పిల్లల భవిష్యత్తు కోసం కూడబెట్టుకొని చీటీలు కట్టామని బాధితులు కన్నీళ్ల పర్యాంతమవుతున్నారు.అయితే చిట్టీల నిర్వాహకుడు శంకరయ్య రెండు నెలల క్రితమే తన ఆస్తులను బందువుల పేరుపై రాయించినట్లు తెలిసింది.గురువారం 105 మందికి రూ.6 కోట్ల 93 లక్షలు అప్పు చెల్లించాలని పలమనేరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఐపి దాఖలు చేశాడు.

అనుమతులు లేకుండి వీరరాఘవులు నాయుడు విగ్రహం తొలగించడం అన్యాయం

చిత్తూరు, జూన్ 29 ప్రభాతవార్త: ఎలాంటి అనుమతులు లేకుండా చిత్తూరు విజయ డెయిరీ ఆవరణలో వున్న ఎన్‌పి వీరరాఘవులు నాయుడు విగ్రహంను తొలగించడం అన్యాయమని జిల్లా తెలుగుదేశం ఉపాధ్యక్షులు, మాజీ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ కాజూరు బాలాజీ ధ్వజమెత్తారు. వీరరాఘవులు నాయుడు విగ్రహం తొలగింపుపై ఆయన మాట్లాడుతూ డెయిరీ స్థాపించడానికి ఆయన చేసిన సేవలను గుర్తించి రైతులు డెయిరీ ఆవరణలో ఆయన విగ్రహంను ప్రతిష్టించారని, అలాగే చిత్తూరు నగరంలో సావిత్రమ డిగ్రీ మహిళా కళాశాలకు ఆయన స్థలం ఇచ్చిన దాత అని పేర్కొన్నారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా సహకార రంగంలో డెయిరీ ఏర్పాటు చేసిన వీర రాఘవులు నాయుడు విగ్రహంను ఎలాంటి అనుమతులు లేకుండా డెయిరీ ఆవరణ నుండి ఎలా తొలగిస్తారని ఆయన ప్రశ్నించారు.

తవణంపల్లెలో భక్తి శ్రద్ధలలో బక్రీద్‌పండుగ

తవణంపల్లె, జూన్ 29 ప్రభాతవార్త:

బక్రీద్ పండుగ పర్వదినాన్ని గురువారం మండలంలోని ముస్లిం సోదరులు సంప్రదాయబద్ధంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈసందర్భంగా మండలంలోని అరగొండ, తవణంపల్లె, తడకర, మత్యం, మైలవారిపల్లె, గాజులపల్లె, కృష్ణాపురం, పొన్నేడుపల్లె, తదితర గ్రామాలలోని ముస్లిం సోదరులు అరగొండ, గాజులపల్లె తదితర గ్రామాలలోని మసీదులు, ఈద్గాల వద్ద ఉదయం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈమేరకు అరగొండ పరిసర గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు అరగొండ నుండి జొన్నగురకల రోడ్డులోని ఈద్గా వరకు అల్లాహో అక్బర్ అంటూ ర్యాలీగా వెళ్ళి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మతగురువులు ఖురాన్ ప్రభోదాలను బక్రీద్ విశిష్టతను వివరించారు.

ఐరాలలో...

ఐరాల, జూన్ 29 ప్రభాతవార్త: మండలంలోని ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ పర్వదినాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఈద్గాకు వెళ్ళి అక్కడ మత గురువుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

చోరీకేసులో దొంగకు జైలు శిక్ష

చౌడేపల్లె,జూన్ 29 ప్రభాతవార్త:

ద్విచక్ర వాహనాల చోరీ కేసులో దొంగకు నాలుగునెలల జైలు శిక్ష విధించారు. చౌడేపల్లె ఎస్సై రవికుమార్ తెలిపిన మేరకు 2022 డిసెంబరు నుంచి 2023 జనవరి వరకు వరుసగా చౌడేపల్లె మండలంలో నాలుగు ద్విచక్ర వాహనాలు చోరీకి గురయ్యాయి. ఈకేసులను నమోదుచేసుకుని విచారించగా చౌడేపల్లె మండలం దుర్గసముద్రంకు చెందిన రేగంటి రమేష్ ఈ చోరీలకు పాల్పడినట్లు పోలీసులు అతన్ని అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. ఈకేసుకు సంబందించి పుంగనూరు కోర్టులో విచారణలు జరిగాయి. ఈవిచారణలో రమేష్ ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడినట్లు రుజువైంది. దీనితోన్యాయమూర్తి కార్తిక్ ముద్దాయికి నాలుగు నెలల 23 రోజుల సాధారణ జైలు శిక్ష వేశారని ఎస్సై చెప్పారు. కేసుకు ఏపీపీ గా రామకృష్ణ వ్యవహరించారు.

కుప్పంలో పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్

- మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్

కుప్పం, జనవరి 29 ప్రభాతవార్త

కుప్పం మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్యం, డ్రైనేజీలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ పేర్కొన్నారు. గురువారం కుప్పం నడిబొడ్డున ఉన్న పారు 8 దుకాణాల ప్రాంతాన్ని ఛైర్మన్ పరిశీలించారు. పారు 8 అంగళ్లను తక్కువ ధరకు దక్కించుకుని ఇతరులకు అధిక ధరలకు కొంతమంది ప్రతిపక్ష నేతలు అద్దెకు ఇవ్వడం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ దుకాణాల వద్ద ఉన్న కాలువలు సైతం ఆక్రమణకు గురయ్యాయన్నారు. ఈ కాలువలు శుభ్రం చేసి దాదాపు పాతికేళ్లు అవుతోందన్నారు. ఈ నేపథ్యంలో కాలువల్లో పూడిపోయిన దుర్గంధంను మున్సిపలొసిబ్బందిచే వెలికి తీయించారు. మళ్లీ పార్కు దుకాణాల ఎదుట సిమెంట్ స్లాబులు నిర్మిస్తామన్నారు. పట్టణంలో పలుచోట్ల డ్రైనేజీల శుభ్రతకు తగు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలోకౌన్సిలర్‌రాజ్‌కుమార్, ఆంజనేయగుడి ఛైర్మన్ కుమరేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలకు ఉత్తమ అవార్డు

కుప్పంరూరల్, జనవరి 29 ప్రభాతవార్త

కుప్పం ప్రాంతంలో లయన్స్‌క్లబ్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్న కుప్పం లయన్స్ క్లబ్‌కు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఉత్తమ అవార్డును అందించారు. బెంగళూరులో జరిగిన కార్యక్రమంలో కృష్ణారెడ్డి, వినుత ప్రకాష్‌లు కుప్పం లయన్స్ క్లబ్‌కు పురస్కారం అందించినట్లు అధ్యక్షుడు డా॥ మహేష్ తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సత్యేంద్రశేఖర్, పిజి సెల్వం, సెంధిల్‌కుమార్, చంద్ర తదితరులు హాజరై పురస్కారాన్ని అందుకున్నారు. లయన్స్‌క్లబ్ పురస్కారాల్లో మూడో స్థానంలో నిలిచామని వారు తెలిపారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

ఘనంగా బక్రీద్ పర్వదినం

కుప్పం, జనవరి 29 ప్రభాతవార్త

ముస్లిం సోదరులు త్యాగనిరతికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదినంను కుప్పం నియోజకవర్గంలో గురువారం ఘన ంగా జరుపుకున్నారు. ఉదయం 7గంటలనుంచే ఈద్ ప్రత్యేక ప్రార్థనలను మసీదులు, ఈద్గాల వద్ద మత గురువుల అధ్వర్యంలో చేపట్టారు. కుప్పం పట్టణం, కొత్తపేట, మోడల్ కాలనీ, కంగుంది, మల్లానూరు, నూలుకుంట, వాన గుట్ట పల్లి, మిట్టపల్లి, గణేష్‌పురం, మహ్మద్‌పురం తదితర గ్రామా ల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈసంద ర్భంగా మత గురువులు మాట్లాడుతూ బక్రీద్ పండగ దైవం పట్ల ఉన్న విశ్వాసంకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. దేశంలో అన్ని మతాలవారుకలసిమెలసిఉండాలన్నారు.ముస్లిం సోదరులకు వైకాపా, తెదేపా నేతలు పండగ శుభాకాంక్షలు తెలిపారు.

శాంతిపురం : మండలంలో బక్రీద్ పండగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. రాళ్లబూదుగూరు, కెపి మిట్ట, శాంతిపురం, ఎంకెపురం, కోనేరుకుప్పం తదితర గ్రామాల్లో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

రామకుప్పం : మండలంలో బక్రీద్ పండగను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. రాజుపేట, గొరివిమాకులపల్లి, గెర్నిపల్లి, మాదనపల్లి, 89 పెద్దూరు, బళ్ల, సింగసముద్రం, కెంచనబళ్ల, బళ్ల గ్రామాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

3న మరగదాంబిగా దేవికి శాకాంబరి అలంకారం

కాణిపాకం, జూన్ 29 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంబిగా సమేత మణికంఠేశ్వరాలయంలో జూలై 3న ఆషాడ పౌర్ణమి సందర్భంగా మరగదాంబిగా అమ్మవారికి, దుర్గాదేవి అమ్మవారికి శాకాంబరి అలంకారం నిర్వహించనున్నట్లు ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులు తెలిపారు. ఈసందర్భంగా శ్రీమరగదాంబిగా దేవి, దుర్గాదేవిలకు వివిద రకాల కూరగాయలు, పండ్లుతో శాకాంబరి అలంకారంను వైభవోపేతంగా నిర్వహించి ఉదయం 6 గంటల నుండి భక్తులకు దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం భక్తులు ఉచితంగా కూరగాయలు సమర్పించవచ్చునని, వీటిని ముందు రోజు జూలై 2న మణికంఠేశ్వరాలయంలో సమర్పించవచ్చునని తెలిపారు. ఈకార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

-పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు

తవణంపల్లె, జూన్ 29 ప్రభాతవార్త:

నవరత్నాలు కార్యక్రమం ద్వారా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు అన్నారు. బుధవారం నల్లిశెట్టిపల్లె గ్రామ సచివాలయ పరిధిలోని నారసింహనపల్లె, తెల్లగుండ్లపల్లె, తెల్లగుండ్లపల్లె ఎస్సీ వాడ, అరుందతివాడ తదితర గ్రామాలలో ఎమ్మెల్యే బాబు అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఆయా గ్రామాలలో ఇంటింటికి వెళ్ళి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి ఆడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ గుణశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ అబ్దుల్ కలాం ఆజాద్, ఎంఈఓ త్యాగరాజులురెడ్డి, ఉపాధి ఏపీఓ లలిత, వెలుగు ఏపీఎం రవి, ఏఓ ప్రవీణ్, వైస్ ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి, మండల వైకాపా కన్వీనర్ సిద్దపంల్లె హరిరెడ్డి, నాయకులు సరకల్లు హరిరెడ్డి, తడకర మధుకుమార్, కోదండలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

అవినీతికి తావు లేకుండా ప్రజా సేవ చేస్తా

- వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి, జూన్ 29, ప్రభాతవార్త:

అవినీతికి తావు లేకుండా ప్రజలకు సేవ చేస్తానని వైసీపీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ చైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరి పట్టణం నాలుగో వార్డు కుమ్మరకుంట కాలనీలో గురువారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు, సచివాలయ సిబ్బంది కూడా అవినీతికి తావు లేకుండా పేదలకు సంక్షేమ పథకాలు ఇవ్వాలని తెలిపారు. గతంలో మాదిరిగా తూతూ మంత్రంగా కాకుండా అన్ని గడపలు తొక్కి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నట్లు తెలిపారు. మూడు, నాలుగు వార్డులలో దాదాపు 1650 గృహాలు తిరిగినట్లు చెప్పారు. పోలేరమ్మ సాక్షిగా మేలుకొలుపు కార్యక్రమం పేరుతో పట్టణంలో తిరిగి సమస్యలు తెలుసుకుంటామని చెప్పారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు సేవా దృక్పథంతో పని చేయాలని సూచించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అనేక సమస్యలను పరిష్కరించినందుకు ఆనందంగా ఉందన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. స్థానికంగా ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. రోడ్లు వేయించాలని, వీధి లైట్లు కావాలని, సైడ్ కాలువలు అనేక సమస్యలను రామ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన స్థానికులకు తెలిపారు. ఆయన వెంట కౌన్సిలర్లు ఎం.ఎ.నారాయణ, జానకిరామయ్య, సుబ్బారావు, పట్టణ కన్వీనర్ ఢిల్లీ బాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి హరికృష్ణ, నాయకులు కోటేశ్వరరావు, సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఘనంగా బక్రీద్ వేడుకలు

బాలాయపల్లి, జూన్ 29, ప్రభాతవార్త:

జయంపు, గొట్టికాడు, ఊట్లపల్లి మసీదులలో అత్యంత భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు, మసీదులకు విచ్చేసి ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించారు. శాంతి మార్గానికి ఖురాన్ దోహదపడుతుందని, పవిత్ర అల్లా సందేశాన్ని, పవిత్ర ఖురాన్ గ్రంథంలోని పలు సూక్తులు బోధించిన జయంపు ఇమామ్‌లు ఇబ్రహీం అని అల్లా భక్షు అన్నారు. త్యాగనిరతితో పాటు మనోవాంఛ, స్వార్థం, అసూయ, రాగద్వేషాలను కూడా విడిచిపెట్టి మానవతను వెదజల్లాలన్నదే బక్రీద్ పరమార్థం అని తెలిపారు. గొట్టికాడు ఇమామ్ నాయబ్ రసూల్ ముస్లిం సోదరులు అల్లాను ప్రార్థిస్తూ పేదలను ఆదుకోవాలని కోరారు. మండలంలో ఘనంగా బక్రీదు వేడుకలు జరిగాయి.

ఘనంగా బక్రీద్ వేడుకలు

వెంకటగిరి, జూన్ 29, ప్రభాతవార్త:

మండలంలో ఘనంగా బక్రీద్ వేడుకలను ముస్లిం సోదరులు గురువారం నిర్వహించారు. పట్టణంలోని జామియా మసీదు, పలు చోట్ల బక్రీద్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఘనంగా బక్రీద్ వేడుకలను నిర్వహించారు.

లోకేష్‌బాబుతో తూపిలి కుటుంబం భేటీ

కోట, జూన్ 29 ప్రభాతవార్త

యువగళం పాదయాత్రలో భాగంగా కోటకు వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కోటకు చెందిన తూపిలి కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. కోటలో నారా లోకేష్‌ను తూపిలి రాధాకృష్ణారెడ్డి, కుటుంబ సభ్యులు కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ తాను పూర్తిగా నడవగలిగిన పరిస్థితి వచ్చాక లోకేష్‌బాబు ఏ జిల్లాలో ఉన్నా ఆయనతో కలిసి పాదయాత్రలో పాల్గొంటానని తెలియజేశారు.

జగనన్న సురక్ష సర్వే పకడ్బందీగా చేపట్టాలి

- గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్

గూడూరు, జూన్ 29 ప్రభాతవార్త

జగనన్న సురక్ష గడప గడప సర్వే కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలని, కుటుంబాలకు అవసరమైన ధ్రువపత్రాలు అందించేలా అధికారులు చూడాలని గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ పరిధిలో విస్తృతంగా పర్యటించి క్షేత్రస్థాయిలో సర్వేలో ఉన్న సచివాలయ ఉద్యోగులకు, వాలంటీర్లకు పలు సూచనలు, సలహాలిస్తున్నట్లు తెలిపారు. సురక్ష సర్వే జరిగిన 7వ రోజు కుటుంబాలకు అవసరమైన ధ్రువపత్రాలను క్యాంప్ నిర్వహించి అందించాల్సి ఉంటుందని తెలిపారు. తప్పనిసరి 11 రకాల అంశాలకు సంబంధించి ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించి వారికి అవసరమైనవి ఇప్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వం 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా మంజూరు చేస్తుందని తెలిపారు. ఎవరూ ప్రభుత్వ కార్యాలయాలకు తిరగాల్సిన అవసరం లేదని, ఈ అవకాశాన్ని గూడూరు నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి సర్టిఫికెట్లు కావాలన్నా మీ ఇంటికే వచ్చి ఆన్‌లైన్‌లో టోకెన్ జనరేట్ చేసి ప్రజలకు కావలసిన సర్టిఫికెట్లు అందజేస్తారని తెలిపారు. అలాగే 11 రకాల సేవలను ఎలాంటి సర్వీసు ఛార్జీలు లేకుండా ఉచితంగా అందిస్తారని తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపుల ద్వారా జనన, మరణ, కుల, సీసీఆర్‌సీ, రేషన్‌కార్డు, డివిజన్, హౌస్ హోల్డ్ డివిజన్, ఆదాయం తదితర 11 రకాల సర్టిఫికెట్లు సర్వీస్ ఛార్జ్ లేకుండా అందిస్తారని తెలిపారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కూడిన బృందం ప్రతి ఇంటిని సందర్శిస్తుందని తెలిపారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

సిమెంటు బెంచీలు బహూకరణ

గూడూరు, జూన్ 29 ప్రభాతవార్త

గూడూరు పట్టణంలోని అల్లూరి ఆదిశేషారెడ్డి స్టేడియంలో రోటరీ క్లబ్, గూడూరు వెస్ట్ ఆధ్వర్యంలో వాకర్స్ మరియు క్రీడాకారుల సౌకర్యార్థం సిమెంటు బెంచీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ ధనుంజయరెడ్డి మాట్లాడుతూ అనేకమంది వాకర్లు, క్రీడాకారులు ఈ స్టేడియంకు వస్తుంటారని తెలిపారు. వారి సౌకర్యార్థం తమ తల్లిదండ్రులు బండి కృష్ణారెడ్డి, సంపూర్ణమ్మ, రోటేరియన్ శివప్రసాద్, వారి తల్లిదండ్రులు విరుపావజ్జుల శ్రీనివాసులు, యోగాంబల జ్ఞాపకార్థం ఈ సిమెంటు బెంచీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాకర్స్, క్రీడాకారులు అలసినప్పుడు విశ్రాంతి కోసం ఈ బెంచీలు వారికి ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రోటేరియన్లు నరసప్ప, సిద్ధారెడ్డి, హరినాథ్‌రెడ్డి, శివప్రసాద్, క్రీడాకారులు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

కోటలో ఘనంగా బక్రీద్ వేడుకలు

కోట, జూన్ 29 ప్రభాతవార్త

బక్రీద్ పండుగను పురస్కరించుకొని కోటలో గురువారం ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా శ్యామ సుందరపురం వద్ద ఉన్న ఈద్గాకు వచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందని తిరుపతి వైసీపీ పార్లమెంటు నియోజకవర్గం మైనార్టీ సెల్ నాయకులు షేక్ మొబిన్‌బాషా చెప్పారు. రంజాన్ తర్వాత అత్యంత పవిత్రంగా భావించే ఈ పండుగ త్యాగానికి నిదర్శనమని చెప్పారు. అందరికీ ఆయన బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా 17వ జాతీయ గణాంక దినోత్సవం

తిరుపతి (క్రీడా), జూన్ 29, ప్రభాతవార్త

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఇండియన్ సొసైటీ ఫర్ ప్రొబలిలిటీ, స్టాటిస్టిక్స్, ఎస్వీ యూనివర్సిటీ స్టాటిస్టిక్స్ పూర్వ విద్యార్థుల సహకారంతో ప్రొఫెసర్ ప్రశాంత్ చంద్ర మహోల్నోబిస్ 131వ జయంతి సందర్భంగా 17వ జాతీయ గణాంక దినోత్సవాన్ని నిర్వహించారు. స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ ఇన్చార్జి డాక్టర్ ఎం. శివ పార్వతి ఈ సందర్భంగా ప్రముఖులందరికీ స్వాగతం పలికి, కోర్సు వివరాలు, డిపార్ట్‌మెంట్ పని తీరు పై ప్రశంగించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ.డి. భారతి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో గణాంకాల పాత్రపై తెలిపారు.

తడలో భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

తడ, జూన్ 29 ప్రభాతవార్త

తడ మండలంలోని పలు గ్రామాల్లో గురువారం బక్రీద్‌ను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సరిహద్దుల్లోని భీములవారిపాలెం మసీదులో పెద్దఎత్తున ప్రార్థనలు చేశారు. తడ, తడకండ్రిగతో పాటు పూడి తదితర చోట్ల కూడా బక్రీద్ వేడుకలు జరిపారు. హిందూ ముస్లింలు భాయ్‌భాయ్ అంటూ తడలో రెండు మతాల వారు పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

వివాహితపై అత్యాచారయత్నం

తడ, జూన్ 29 ప్రభాతవార్త

తడ మండలం కాదలూరు న్యూకాలనీలో బుధవారం రాత్రి ఓ వివాహితపై అత్యాచారయత్నం జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఒక వివాహిత భర్త లేని సమయంలో ఇంట్లో నిద్రిస్తుండగా వల్లూరు ప్రవీణ్‌కుమార్ (25) అనే యువకుడు ఆ మహిళపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. తనకు సహకరించకపోతే చంపేస్తానని బెదిరించినట్లు ఆ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దొరవారిసత్రంలో వేడిగాలులు

దొరవారిసత్రం, జూన్ 29 ప్రభాతవార్త

దొరవారిసత్రంలో గురువారం సూర్యుడు భగభగమండుతూ సెగలు పుట్టించాడు. రెండురోజుల నుంచి అత్యధికంగా ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో గ్రామాల్లోని ప్రజలు ఉక్కపోతతో అల్లాడిపోయారు. దీనికితోడు పల్లెల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. జూన్ నెలాఖరులో కూడా వడగాలులు ఉండటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.

ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు

వైసిపి సీనియర్ నాయకులు మొక్కపాటి ప్రసాద్ నాయుడు

ఓజిలి, జూన్ 29, ప్రభాతవార్త

ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సిఎం జగన్‌మోహన్ రెడ్డి, సూళ్ళూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకి దక్కుతుందని వైసిపి సీనియర్ నాయకులు మొక్కపాటి ప్రసాద్ నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ఆశాజ్యోతిగా సిఎం జగన్‌మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాల

నూతన ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

బిట్రగుంట, జూన్ 29 ప్రభాతవార్త బిట్రగుంట పోలీస్ స్టేషన్ నూతన సబ్ఇన్స్పెక్టర్గా గురువారం శేఖర్బాబు బాధ్యతలు చేపట్టారు. ఈయన నెల్లూరు దిశ పోలీస్ స్టేషన్ నుండి బిట్రగుంట పోలీస్ స్టేషన్కు బదిలీ అయ్యారు. ఇప్పటి వరకు కావలి వన్టౌన్ ఎస్ఐ ఆదిలక్ష్మి బిట్రగుంట పోలీస్ స్టేషన్కు ఇన్చార్జ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్

బిట్రగుంట, జూన్ 29 ప్రభాతవార్త మండల కేంద్రమైన బోగోలు, ఇబ్రహీంపేట ఈద్గా మైదానంలో బక్రీద్ ను పురస్కరించుకొని ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. త్యాగాలకు ప్రతీకైన బక్రీద్ సంద ర్భంగా ముస్లింలకు హిందూ, క్రైస్తవ సోదరులు శుభాకాంక్షలు తెలిపారు.

బోగోలు మండలంలో తొలి ఏకాదశి వేడుకలు

బిట్రగుంట, జూన్ 29 ప్రభాతవార్త బోగోలు మండలంలో గురువారం తొలి ఏకాదశి పర్వదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ కనపడింది. బోగోలులోని అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ ఆనంద సాగర్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కావలి రూరల్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సుమన్

కావలి రూరల్, జూన్ 29 ప్రభాతవార్త కావలి రూరల్ సబ్ఇన్స్ పెక్టర్గా గురువారం శెట్టిపల్లి సుమన్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ వెంకట్రావు బదిలీపై వెళ్లడంతో సుమ న్ను కావలి రూరల్ ఎస్ఐగా నియమించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుమన్ మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడటంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో వుండి ఎటువంటి ఫిర్యాదులైనా తీసుకొని తక్షణమై స్పందిస్తానని తెలిపారు. ఎస్ఐ సుమన్ను పలువురు దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

గిరిజనుల దాహార్తి తీర్చిన ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి

కావలి రూరల్, జూన్ 29 ప్రభాతవార్త గిరిజనులకు అండగా వుంటూ వారి దాహార్తిని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి తీర్చారని సంయుక్త సేవా సంస్థ ఉపాధ్యక్షులు గంధం ప్రసన్నాంజనేయులు తెలిపారు. కావలి పట్టణ సమీపంలోని కలేరుగుంట ప్రాంతంలో రోడ్డు పక్కన పట్టలు వేసుకొని జీవనం సాగిస్తున్న గిరిజనులకు మంచినీటి సమస్యతో అవస్థలు పడుతున్న విషయాన్ని సంయుక్త సేవా సంస్థ కావలి ఎమ్మెల్యే ప్రతాప్కుమార్రెడ్డి దృష్టికి తీసుకెళ్ళడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కావలి ఆర్డీవో శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ కిరణ్లు తెలియజేయగా వారు మంచినీటి ట్యాంకులు పంపి గిరిజనుల దాహార్తిని తీర్చారు. ఈ సందర్భంగా గంధం ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ కాలేరుగుంట సమీపంలో నివసిస్తున్న గిరిజనులు నీళ్ళ లేక ఇబ్బందులు పడుతుంటే సంయుక్త సేవా సంస్థ ద్వారా తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి స్పందించి వారి దాహార్తి తీర్చిన సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే వారికి అవసరమైన నీటి డ్రమ్ములను వితరణ చేసిన సంయుక్త సేవా సంస్థ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. నీటిని సరఫరా చేసిన ఎమ్మెల్యే ప్రతాప్కుమార్రెడ్డికి, సంయుక్త సేవా సంస్థకు గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగ పట్నం సురేంద్ర, అధ్యాపకులు మార్కస్, దుర్గారావులు పాల్గొని డ్రమ్ములను అందజేసి నీటిని నింపారు.

తొలి ప్రేమ సినిమాను విజయవంతం చేయాలి

కావలి, జూన్ 29 ప్రభాతవార్త పవన్కళ్యాణ్ నటించన తొలి ప్రేమ సినిమాను విజయవంతం చేయాలని పవన్కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు శ్రీనాధ్ తెలిపారు. కావలి రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలిప్రేమ సినిమా 30వ తేదికి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం ఉదయం ఈ సినిమాను మళ్లీ రిలీజ్ చేస్తున్నార న్నా రు. పవన్కళ్యాణ్ ఫ్యాన్స్, జనసేన నేతలు, కార్యకర్తలు ఈ సినిమాను విజయవంతం చేయాలని కోరారు. తొలిప్రేమ ఫ్యాన్స్ షో శుక్రవారం ఉదయం 8 గంటలకు ప్రవంతి థియేటర్లో ప్రదర్శిస్తారని తెలిపారు. ఈ షోలో ప్రతి పవన్కళ్యాణ్ అభిమాని పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఫ్యాన్స్ షో టికెట్లు తన దగ్గర వున్నాయని కావాల్సిన వారు సంప్రదించాలన్నారు. సినిమా అనంతరం థియేటర్లో పవన్కళ్యాణ్ అభిమా నుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ వుంటుందని తెలిపారు. పవన్కళ్యాణ్ అభిమానులు మణ కంఠ, అజామ్, ఆగస్ట్రీన్, వంశీ, మందా శ్రీను, సంజయ్, సాయి, సాయిరమణ, పృధ్వి, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో ఘనంగా బక్రీద్ వేడుకలు

ఆత్మకూరు, జూన్29ప్రభాతవార్త: ఆత్మకూరు పట్టణంలో గురువారం బక్రీద్ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఈద్గాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. పట్టణంలోని ముస్లిం సోదరులు ర్యాలీగా ఈద్గా ప్రాంతానికి చేరుకొని మత పెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈసందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం సోదరులకు ఈ పండుగ చాలా ప్రత్యేకమైందని, తాము సంపాదించిన దానిలో పేదలకు కొంత పంచి పెట్టాలన్నారు. ప్రతి ముస్లిం సోదరుడు తమ జీవిత కాలంలో ఒక సారి అయిన హాజీ యాత్ర చేయాలని ఆయన తెలిపారు.

మర్రిపాడు మండలంలో ఘనంగా బక్రీద్ వేడుకలు

మర్రిపాడు, జూన్29ప్రభాతవార్త: మర్రిపాడు మండలంలో బక్రీద్ వేడుకలు ఘనంగా జరిగాయి. మండలం లోని నందవరం, మర్రిపాడు, పిఎన్పల్లి, కదిరినేనిపల్లి, కృష్ణాపురం, అల్లంపాడు, కంపసముద్రం, పల్లవోలు తదితర గ్రామాల్లో ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను జరుపుకున్నారు. మం డలంలోని నందవరంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈసందర్భంగా మజీద్ ఈ నాం సందే శమిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ జీవిత కాలంలో కనీసం ఒకసారి అయినా హాజీయాత్ర చేయాలని కోరారు . త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అన్నారు. ఈబక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులు పేదలకు దానాలు చేయాలని ముస్లిం పెద్ద కోరారు.

మండలంలో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

మర్రిపాడు, జూన్29 ప్రభాతవార్త: మర్రిపాడు మండలంలో గురువారం తొలి ఏకాదశి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని హైందవ దేవాలయాలకు వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లో రామాలయాలు, వెంకటేశ్వరస్వామి ఆలయాలను భక్తులు పెద్ద సంఖ్యలో వెళ్ళి పూజలు నిర్వహించారు. పలు దేవాలయాలను పుష్పాలంకరణ చేసి మూలవిరాట్ లకు, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు .రైతులు తాము పండించిన పంటల్లో కొంత ధాన్యంతో పొంగలి పెట్టి ఆలయాల్లో నైవేథ్యం పెట్టారు. జొన్నలతో పేలపిండి తయారు చేసి కుటుంబ సభ్యులకు పంచిపెట్టారు.

ఇందుకూరుపేట నూతన ఎస్సైగా రాజ్కుమార్

ఇందుకూరుపేట, జూన్ 29,ప్రభాతవార్త ఇందుకూరుపేట నూ తన ఎస్సైగా ఎం.రాజ్కుమార్ శుక్రవారం స్టేషన్ హౌస్ ఆఫీస ర్గా బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై విధి నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా సస్పెండ్ అయ్యారు. నూ తన ఎస్సైగా ఎం.రాజ్కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రజా సహకా రంతో శాంతిభద్రతలు కాపాడేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

ఎంపీపీ నిధులతో కుడితిపాలెంలో అంగన్వాడీ కేంద్రం

ఇందుకూరుపేట, జూన్ 29, ప్రభాతవార్త ఇందుకూరుపేట మండలం కుడితిపాలెం గ్రామ పంచాయతీలో ఎంపీపీ నిధులు రూ.1.70 లక్షల వ్యయంతో అనుమతి లభించింది. అంగన్వాడీ భవన మరమ్మత్తులకు ఈ నిదులను వినియోగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మరమ్మత్తు పనులను మండల వైసీపీ అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులురెడ్డి గురువారం పరిశీలించారు. ఈ పరిశీలనలో స్థానిక సర్పంచ్ నాయుడు సురేష్ మండల వాణిజ్య విభాగపు అధ్యక్షులు మెట్ట వెంకటరామిరెడ్డి మత్స్యకార సొసైటీ అధ్యక్షులు సిగనం రవి, గొల్లపోతు నారాయణ, పొన్నవాడ వెంకటరమణయ్య, స్థానికులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా బిసి ఇండస్ట్రియల్ పాలసీని అమలు చేయాలి

నెల్లూరు టౌన్, జూన్ 29 ప్రభాతవార్త : సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు వి లీలాకృష్ణయాదవ్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని గుర్రం బాబయ్య కళ్యాణ మండపం నందు విలేకర్ల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా బిసి విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అందువల్ల దేశవ్యాప్తంగా బిసి ఇండస్ట్రీయల్ పాలసీని ఏర్పాటు చేసి అర్హులైన బిసి విద్యార్థులకు 50 లక్షల రూపాయల మేరకు వడ్డీలేని రుణాలు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే బిసి ఉద్యోగోన్నతుల్లో రిజ ర్వేషన్ను 50 శాతం కల్పించాలని బిసి విద్యార్థులకు ఉద్యోగాల్లో కూడా 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి అంబటి మురళీ, బి.రాంబాబు, సిహెచ్.కామయ్య, కె.రాజా ఆచారి, ఎం.విజ యకృష్ణ, జయరామరాజు, కె.సునీల్కుమార్, ఎన్.దినేష్యాదవ్, పి.విజయకుమార్, బి.వెంకటేశ్వర్లు, సి.భానుప్రకాష్, జి.పెద్దిరాజు, ఎం.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లి నియోజకవర్గ నూతన కార్యవర్గం ఏర్పాటు

నెల్లూరు టౌన్, జూన్ 29 ప్రభాతవార్త : శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం యూత్ ప్రెసిడెంట్గా బొడ్డు రూపేష్యాదవ్ను నియమించడం జరిగిందని సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు వి లీలాకృష్ణయాదవ్ తెలిపారు. గురువారం నెల్లూరు గుర్రం బాబయ్య కళ్యాణ మండపంలో సర్వేపల్లి నియోజకవర్గ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి అంబటి ము రళీ, బి.రాంబాబు, సిహెచ్.కామయ్య, కె.రాజా ఆచారి, ఎం.విజయకృష్ణ, జయరామరాజు, కె.సునీ ల్కుమార్, ఎన్.దినేష్యాదవ్, పి.విజయకుమార్, బి.వెంకటేశ్వర్లు, సి.భానుప్రకాష్, జి.పెద్దిరాజు, ఎం.ఆం జనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తొలి ఏకాదశి పూజలు

కోవూరు, జూన్ 29 ప్రభాతవార్త : కో వూరు మండలంలోని శ్రీ వీరాంజనే యస్వామి దేవస్థానం , గంగమ్మ దేవ స్థానం, నాగవరపమ్మ సాయిబాబా దేవస్థానాల్లో గురువారం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు ప్రాత:కాలమునే అభిషేక పూజలను సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం పూలంగి సేవ కార్యక్రమాలను దేవాలయాల్లో కన్నుల పండువగా చేపట్టారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్నిచేపట్టారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా ట్రైసైకిళ్లు పంపిణీ

కోవూరు, జూన్ 29 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని కోవూరు సచివాలయం 3,5 ప్రాంతాల్లో ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్రెడ్డి పర్యటించారు. ఈ సంద ర్భంగా ఆయా ప్రాంతాల్లో వికలాంగులైన గండవరపు గోపి శంకర్, వేనాటి సుదర్శన్ తమకు ట్రైసైకిళ్లు ఇవ్వా లని, ఎక్కడికైనా పోవాలంటే ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు ఆయన స్పం దించిన నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా 70 వేలు విలువ చేసే రెండు బ్యాటరీ ట్రైసైక ిళ్లను అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు గురువారం కోవూరులోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో వారిరువురికి రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి చేతుల మీదుగా వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇపనపటికే ఎన్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎంతోమంది అభాగ్యులకు, వికలాంగులకు , మహిళాభివృద్ధికి అడి గిందే తడవుగా కోట్లాది రూపాయలు విలువ చేసే వస్తువులు, బ్యాంకులో ఫిక్స్డ్ డిపాజిట్ చేసి పత్రాలను వారికి అందజేయడం జరిగిందన్నారు. ప్రసన్నకుమార్రెడ్డి చెప్పాడంటే అది నెరవేరుతుందని, అటువంటి వ్యక్తి కోవూరు ఎమ్మెల్యేగా ఉండడం తమ అదృష్టమన్నారు. ఈ సందర్భంగా ఆయనకు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, వైస్ ఎంపీపీ నరసిం హులురెడ్డి, మండల ప్రచార విభాగం అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్రెడ్డి, కోశాధికారి వెంకటరమణారెడ్డి, సచి వాలయ కన్వీనర్ పుచ్చలపల్లి వెంకటరమణారెడ్డి, పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడు శివకుమార్రెడ్డి, శివాలయం చైర్మన్ సురేషన, మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

జగనన్న సర్వే పారదర్శకంగా ఉండాలి

కోవూరు, జూన్ 29 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందా లనే ఉద్దేశంతోనే ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దీనికి సంబంధించిన సర్వేను పారదర్శకంగా చేపట్టాలని కోవూరు ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో గురువారం జరుగుతున్న ఈ సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ప్రతి ఇంటిలో ఇంకా ఎవరైనా అర్హత కలిగి ప్రభుత్వ పథకాలు రాకపోతే అటువంటి వా రిని గుర్తించి ఈ జగనన్న సురక్షలో అటువంటి వారికి ప్రభుత్వ పథకాలు అందేలా వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్కుమార్, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

మసీదుల్లో, ఈద్గాలలో బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలు

కావలి, జూన్ 29 ప్రభాతవార్త బక్రీద్ పండుగను పురస్కరించుకొని కావలి పట్టణంలోని మసీదులు, ఈ ద్గాలలో ముస్లిం సోదరులు గురువారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణంలోని మదీనా మసీదు, జామియా మసీదు, కసాయి వీధి, కచ్చేరిమిట్ట మసీదులలో, అహలే సున్నత్ మసీదు,నూర్ మసీదులలో ముస్లిం సోద రులు సామూహిక ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం మతపెద్దలు పాల్గొని బక్రీద్ పండుగ విశిష్టతను తెలి యజేశారు. పేదల పట్ల దయ, జాలి చూపించేదే బక్రీద్ అన్నారు. త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగను చేసుకోవడం జరుగుతుందన్నారు.

2024 ఎన్నికల్లో టిడిపి పార్టీ గెలుపు తథ్యం

వెంకటాచలం జూన్ 29 ప్రభాతవార్త 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అదికారంలోకి రావడం తథ్యం అన్ని లోకేష్ పాదయాత్రతో ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి కావడం తథ్యంని మండల టిడిపి అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ తెలిపారు టిడిపి పార్టీ కార్యాల యంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర 30న ముత్తుకూరు మండలంలోని గోపాలపురంలో రాను న్నట్లు తెలిపారు. లోకేష్కు సర్వేపల్లి నియోజకవర్గం నుండి సోమిరెడ్డి అభిమానులు ఎన్టీఆర్ అభిమానులు వేలాది పాల్గొన్ని ఘనంగా స్వాగతం పలకాలన్నారు. జూలై 1న ముత్తుకూరులో జరిగే బహిరంగ సభలో అ ధిక సంఖ్యలో పాల్గోలన్నారు. రాష్ట్రంలో ప్రజలు సమస్యలు అదికారంలోకి రాగనే పరిష్కరి స్తామ న్నారు. రాబోయదే చంద్రబాబు నాయడు ప్రభుత్వమే రానున్న ఎన్నికల్లో సోమిరెడ్డి గెలుపు ఖాయం అన్నా రు. ఈకార్యక్రమంలో పార్థసారది, ఖాయ్యుమ్ఖాన్, సత్తార్, బత్తల రఘురామయ్య, మోడిబోయిన రాజేష్, పాకం శ్రీకాంత్, శ్రీహరి, మహేష్ తదితరులు పాల్గోన్నారు.

"భవిష్యత్కు గ్యారంటీ " యాత్రపై బొల్లినేని సమీక్ష

వింజమూరు, జూన్29ప్రభాతవార్త: వింజమూరు మండలంలో తెలుగుదేశంపార్టీ ఆదేశాలతో చేపడుతున్న "భవిష్యత్కు గ్యారంటీ" చైతన్య రథయాత్రపై గురువారం ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావ్ వింజమూరు తెలుగుదేశం నేతలతో విఆర్ ఫంక్షన్ ప్లాజాలో నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో చేపట్టే భవిష్యత్ గ్యారంటీ చైతన్య రథయాత్ర మొదటగా తిరుమలానగర్లోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వింజమూరు మీదుగా మండలంలోని బత్తినవారిపల్లి గ్రామంలో రథయాత్ర కొనసాగు తుందన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జరుగుతున్న ఈ యాత్రను మండలంలోని నాయకు లందరూ సమిష్టిగా కృషి చేసి ద్విగ్విజయంగా కార్యక్రమాన్ని పూర్తిచేయాలన్నారు. మండల టిడిపి కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, మండల మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోదూరు నాగిరెడ్డి, వాణిజ్యవిభాగ ప్రతినిధి చావా మహేంద్ర, యూనిట్ ఇన్చార్జ్ కొండపల్లి వెంకటేశ్వర్లు, ఐటిడిపి కోఆర్డినేటర్ ఆరికొండ శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు, యూనిట్ ఇన్చార్జ్ పాములపాటి మాల్యాద్రి, మైనార్టీ నాయకులు మహబూబ్బాషా, బాదుల్లా, పేరిచర్ల సుబ్బారావ్ ,ఉదయగిరి నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు గంగవరపుమదన్, వాణిజ్య విభాగ నియోజకవర్గ అధ్యక్షుడు అబ్బయ్యనాయుడు, తిరుపతాచారి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యలు పరిష్కారం

ఉదయగిరి జూన్ 29 ప్రభాతవార్త ఉదయగిరి మండలంలో గండిపాళెం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా తహసిల్దార జగదీష్‌కుమార్‌విస్సు పర్యటన నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలనుఅడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరపున రావల్సిన సంక్షేమపథకాలు అందని లబ్ధిదారులను గుర్తించి వారి నుండి అర్జీలు స్వీకరించారు. ఈకార్యక్రమం శుక్రవారం కూడా నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో విఇర్ఒ బిల్లుపాటి వెంకటేశ్వర్లు,విఆర్ఎ వెంగయ్య, వాలింటరీ సర్వోపరాణి తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

బుచ్చి జూన్ 29 ప్రభాతవార్త బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని బుచ్చిరెడ్డి పాళెంలోని ,మసీదులలో,దర్గాలలో, ఈద్గాలలో ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు. త్యాగానికి,దైవారాధానికి మారు పేరు బక్రీదు అని ముస్లీం మత పెద్దలు తెలిపారు.బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలిపారు .బుచ్చిరెడ్డిపాళెంలోని భాజానగర్‌లో,బస్టాండ్ సెంటర్‌లో ని మసీదుల వద్ద బక్రీద్ పర్వదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు.

రుద్రకోటలో జగనన్న సురక్ష కార్యక్రమం

కావలి రూరల్, జూన్ 29 ప్రభాతవార్త కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం కావలి రూరల్ మండలం రుద్రకోట, పెదపట్టపుపాళెం గ్రామ పంచాయతీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కావలి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, జెడ్పీటీసీ సభ్యులు జంపాని రాఘవులు గౌడ్,కావలి రూరల్ మండల సచివాలయ కన్వీనర్ నాగనగారి శ్రీనివాసులు, బాబు, కృష్ణకుమారి, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడే ఎన్‌టిఆర్ కాంస్య విగ్రహావిష్కరణ

వింజమూరు,జూన్29(ప్రభాతవార్త): వింజమూరు మండలం చాకలికొండ పంచాయతీ పరిధిలోని బత్తినవారిపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మాజీముఖ్యమంత్రి , విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావ్ కాంస్య విగ్రహావిష్కరణ శుక్రవారం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావ్ తెలిపారు. గురువారం బత్తినవారిపల్లిలో విగ్రహావిష్కరణ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా బొల్లినేని మాట్లాడుతూ గ్రామంలోని పెద్దలు, యువత అన్న నందమూరి తారకరామారావ్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. విగ్రహావిష్కరణకు రాష్ట్ర, జిల్లా స్థాయి టిడిపి నాయకులు , కార్యకర్తలు హాజరవుతారన్నారు. కావున పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో జరుగు భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్ర ఈపంచాయతీ ప్రారంభమవుతుందన్నారు. అనంతరం ఉదయగిరి మండలంలో చైతన్యరథయాత్ర జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్, రాష్ట్ర టిడిపి నాయకులు చెంచలబాబు యాదవ్, మండల టిడిపి అధ్యక్షుడు గొంగటి రఘునాధరెడ్డి, జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, నియోజకవర్గ వాణిజ్యవిభాగ ప్రతినిధి అబ్బయ్యనాయుడు, యూనిట్ ఇన్‌చార్జ్ కొండపల్లి వెంకటేశ్వర్లు, వాణిజ్యవిభాగం ప్రతినిధి చావా మహేంద్ర, చెన్నుపాటి ప్రసాద్, మైనార్టీ విభాగ అధ్యక్షులు షేక్ మహబూబ్‌బాషా, తెలుగుయువత అధ్యక్షుడు మదన్, నాయకులు పేరిచర్ల సుబ్బారావ్, కాకర్ల హుసేన్ నాయుడు, కూనల వెంకటేశ్వర్లు, బత్తిన వెంకటేశ్వర్లు, కాకొల్లు మాల్యాద్రి, గోళ్ళ జగదీష్, కూనల మాలకొండయ్య, బోడేపూడి భద్రయ్య , మబ్బు బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్

వింజమూరు,జూన్29(ప్రభాతవార్త: అల్లా త్యాగాలను స్మరించుకుంటూ చేసుకునే పండుగ బక్రీద్ అని ముస్లిం పెద్దలు తెలిపారు. త్యాగ, సహనాలను పెంచే ప్రవక్త గాధను బక్రీద్‌రోజున స్మరించుకుంటారన్నారు వయసుమీదపడిన ప్రవక్త లేక లేక కలిగిన కొడుకును పెంచుకోసాగాడు. దేవుడు ప్రవక్తకు పెద్ద పరిక్ష పెట్టాడు. ఒక రోజు తన బిడ్డను బలి ఇచ్చినట్టు కన్న కలను దైవంగా భావించి బిడ్డకు దైవాజ్ఞ అని చెప్పారు. బిడ్డ తండ్రిని ఆ ఆజ్ఞను నెరవేర్చండి అని కోరగా అల్లా సంకల్పిస్తే తనను సహనశీలిగా చూస్తారన్నారు. అల్లా దైవాజ్ఞను శిరసావహించారు. ప్రవక్త పుత్రుడి మెడపై కత్తి పెట్టగానే బాలుడి స్థానంలో పొట్టేలు ప్రత్యక్షమైంది. అల్లాహు పెట్టిన పరిక్షల్లో ప్రవక్త నెగ్గారు. దేవుని స్మరిస్తే ఇలాంటి ప్రతి ఫలమే దక్కుతుందని అల్లాహు అంటుందని మత పెద్దలు చెబుతున్నారు.

వైభవంగా షిరిడీ నాధుడికి పూజలు

కోవూరు, జూన్ 29 ప్రభాతవార్త : కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయిబాబా మంది రంలో 21వ గురుపూర్ణిమ సప్తాహ్ మహో త్సవాల సందర్భంగా గురువారం ఆలయంలో స్వామి వారికి అర్చకులు జగదీష్‌స్వామి, పద్మనాభ స్వామి ఆధ్వర్యంలో కాగడా హారతి, పంచామృతాభిషేకం, శ్రీసాయి సహస్రనామార్చన కార్యక్రమాలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కె. యోగితారెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. అనంతరం సాయిసత్సంగ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజింగ్ ట్రస్టీ పచ్చిపాల సుజాత, ఫౌండర్ ట్రస్టీ పచ్చిపాల గోపాల్‌రెడ్డి, ధర్మకర్తలు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, పచ్చిపాల మల్లికార్జునరెడ్డి, పచ్చిపాల విజయలక్ష్మి, ఆలయ అర్చకులు జగదీష్ స్వామి, పద్మనాభ స్వామి, మేనేజర్ వెంకటరమణారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు ఉన్నారు. ఈ సందర్భంగా భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నేడు చాగణం రాజుపాళెంలో గపగడపకు మన ప్రభుత్వం

సైదాపురం జూన్ 29 ప్రభాతవార్త మండల పరి ధిలోని చాగణం రాజుపాళెంలో శుక్రవారం గడగడ పకు మన ప్రభుత్వం కార్ య్రమం నిర్వ హించడం జరుగుతుందని ఎంపిడిఒ మీసాల వెంకటేశ్వర్లు తెలి పారు. ఈకార య్రమానికి వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి పాల్గోంటా రని తెలిపారు.

సిఐని సన్మానించిన ఎంఆర్‌పిఎస్‌నాయకులు

ఉదయగిరి జూన్ 29 ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని సర్కిల్ కార్యాలయంలో విధిని ర్వ హణలో ప్రతిభ చూపినందుకు జిల్లాఎస్పి నుండి ప్రశంసాపత్రం అందుకున్న సందర్భంగా ఉదయగిరి సిఐ వి.గిరిబాబును ఎంఆర్‌పిఎస్‌నాయకులు ఫకిర్ జాషువా,బెజవాడ గురయ్య, శాలువతో సత్కరించా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సి.ఐ విగిరి బాబు శాంతిభద్రత విషయంలో కఠినంగా ఉం టారని ప్రెండ్లి పోలీస్ కార్యక్రమంతో ప్రజలకు మ మేకమైఎక్కడ అవాంచనీయ సంఘటనలు జరగ కుండా శాంతిభద్రతలు కాపాడుతున్నారని తెలిపారు ఉదయగిరి ఎంఆర్‌పిఎస్‌నాయ కులు తదితరులు పాల్గోన్నారు

భక్తిశ్రద్ధలతో బక్రీద్‌వేడుకలు

చేజర్ల,జూన్29(ప్రభాతవార్త): మండలంలో ముస్లిం సోదరులంతా గురువారం బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గ్రామాల్లోని ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉదయం నుంచి ప్రార్థనా స్థలాల్లో షామియానాలు వేసి మౌలానాలు బక్రీద్ పండుగ విశేషాలను వివరించారు. పేదలకు అన్నదానాలు చేశారు. హిందూముస్లింలంతా ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపకున్నారు.

త్యాగానికి ప్రతీకగా.. బక్రీద్

కోవూరు, జూన్ 29 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని ప్రధాన మసీదులలో గురువారం త్యాగానికి ప్రతీకగా భావించే బక్రీద్ పండుగను ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్ని మసీదులను పూర్తిగా రంగులతో వెల్లవేయించి, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుని మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సయనయద్ రఫీ మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక అ యిన ఈ బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారని, ధర్మబద్దంగా మానవతాదృ క్ప దంతో , దైవభక్తితో సాటి మానవులను ఆదుకోవాలనే ఈ పండుగ యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు .కోవూ రులోని ప్రధానఈద్గాలో ఇమామ్, ఎస్‌కే షమీమ్, కార్యదర్శి షేక్ జుబేర్, పెద్దసంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పథకంపై అవగాహన సదస్సు

ఉలవపాడు, జూన్29, ప్రభాతవార్త

మండలం పెదపట్టపు పాలెం, చాకిచెర్ల గ్రామ సచివాలయ సిబ్బందికి ఎంపిడిఒ ఎల్.చెంచమ్మ ,తహశీల్దార్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో జగనన్న సురక్ష పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో చాకిచెర్ల,పెద్దపట్ట పాలెం గ్రామ పెద్దలు,వాలం టీర్లు, సచివాలయ సిబ్బంది, సర్పంచులు,ఎంపీటీసీలు,చాకిచెర్ల,పెద్దపట్టపుపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బీద రవిచంద్ర త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు

నెల్లూరు జూన్ ప్రభాతవార్త-వైద్యం తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర నెల్లూరు జిల్లాలో కూడా విజయవంతానికి తన వంతు కృషి చేస్తూ, కీలక పాత్రను పోషిస్తున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రకు గాలి గాయ మైందని, ఆయన వెంటనే కోలుకోవాలని నగరంలోని పాత ముస్సిపల్ కార్యాలయంలో ఉన్న సాయిబాబా గుడిలో 47వ డివిజను ఇన్‌చార్జ్ ధర్మవరం గణేష్‌కుమార్ 101 కొబ్బరికాయలు కొట్టి, బీద రవిచంద్ర పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్‌కుమార్ మాట్లాడుతూ పాదయాత్రలో కాలికి గాయమైన మా ప్రియతమ నాయకుడు రవిచంద్ర తిరిగి వెంటనే పాదయాత్ర, క్షేత్రస్థాయి రాజకీయాల్లో పాలుపంచుకోవాలని ఆయన ఆకాంక్షించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోకి పాదయాత్ర చేరుకునే సమయాని కన్నా ఆయన ఆరోగ్యంగా ఉండి ఆ కార్యక్రమంలో పాల్గొంటారనే విశ్వాసాన్ని గణేష్‌కుమార్ వ్యక్తం చేశారు. జులై 2న యువగళం పాదయాత్ర కాకుపల్లిలో సమయంలో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి చేస్తున్న విజయవంత ప్రయత్నాలు విజయవంతం కావాలని గణేష్‌కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేసీ భాస్కర్, కే రమణయ్య, ఆర్ సురేష్, సరోజనమ్మ, కే రాజ, ఏ చంద్రశేఖర్, సిద్ధకళాచారి, గోపి, రమేష్, చంద్ర, సురేంద్రసింగ్, శివ, సుదా, ఎం స్వామి, చిన్నసాయి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నియమ నిష్టలతో బక్రీద్

జలదంకి,జూన్29,ప్రభాతవార్త:త్యాగానికి పవిత్రంగ నిలిచే బక్రీద్‌ను పండుగను శుక్రవారం ముస్లింసోదరులు జలదంకి మండలంలో నియమ నిష్టలతో జరుపుకున్నారు.ఆయా గ్రామాలలోని మసీదులలో భక్తిశ్రద్ధలతో నమాజుచేశారు. ఈసందర్భంగ దానదర్మాలు చేశారు. ఒకరి,కొకరు అలింగనాలు చేసుకున్నారు.అలాగే హిందువులు బక్రీదు షుభాకాంక్షలు తెలిపారు.సోషల్ మీడియా వేదికగ ఆయాపార్టీనేతలు అదికంగ శుభాకాంక్షలు తెలుపడం విశేషంగ చెప్పవచ్చు.

భక్తిశ్రద్ధలతో ఏకాదశి పర్వదినం

జలదంకి,జూన్29,ప్రభాతవార్త: హిందువుల తొలిపండగ ఏకాదశి పర్వదినాన్ని శుక్రవారం మండలంలో బక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ఆయా గ్రామలలోని దేవాలయాలలో భక్తుల సందడి నెలకొంది.ప్రత్యే కపూజలు,అభిషేకాలుసేసి తీర్థప్రసాదాలు అందజేశారు.జలదంకి చెన్న కేశస్వామి ఆలయంలో భక్తుల తాకిడిని దృష్టిలోపెట్టుకొని ప్రత్యేక ఏర్పాట్లుచేశారు.ఉదయంనుంచే ఆలయంచుట్టు ప్రదర్శనలు చేస్తూ కొబ్బరికొయలు కొట్టడం కనిపించింది శ్రీమహావిష్ణువుని దర్వించుకొని ప్రత్యేక పూజలు చేయడం నోములు నోయడందా్వరా ఆనారాయణుడి కృపాకటాక్షాలు అభిస్తాయని భక్తుల విశ్వాసం దీంతో భక్తులు ఏకాదశి వ్రతాన్నికూడా ఆచరించారు.దీంతో ఆయల పూజారి తిరువేంగళాచార్యులు గోత్రనామాలతో ప్రత్యేకార్చనలు చేశారు పవిత్రమైన ఈ రోజును ఎంజాయ్‌చేస్తూ యువతీ,యువకులు ఒకరి,ఒకరు విషెశ్ తెలుపుకుంటు ఆనందంగ గడిపారు.

జలదంకిలో ముగిసిన తొలివిడత సంజీవనీ ఆరోగ్యరధ సేవలు

జలదంకి, జూన్29,ప్రభాతవార్తఃఉదయగిరి నియోజకవర్గంలో ప్రజారోగ్య సేవలకై చేపట్టిన కాకర్ల చారిటబుల్ట్రస్ట్ సంజీవనీ రధ మొదటివిడత వ్యాదినిర్దారణపరీక్షలు శుక్రవారంతో ముగిశాయి. చివరిరోజు మండల పరిధిలోని కమ్మవారిపాళెం రామాలయం సెంటర్‌లో ఈశిభిరంనిర్వ హించారు.రోగులనుంచి విశేష స్పందన కనిపించింది. ఉదయంనుంచే పలు ఆరోగ్యసమస్యలతో భాదపడేవారు ఓ.పి నమోదుకై క్యూకట్టారు.కంటిపరీక్షలు,బి.పి,షుగర్ వంటి సమస్యలను వైద్యసిబ్బందిఎంతో ఓపికగ అందరికి పరీక్షలు చేపట్టి ఉచిత మందులు అందజేశారు.ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ గ్రామానికి విచ్చేసి ఈకార్యక్రమాన్ని పర్యవేక్షించారు.అందరికిఆరోగ్యం అన్నఅంశంపై అవగాహన కల్పించారు.అనంతరం గ్రామస్తులతో కలివిడిగ మెలిగి స్నేహితులు,బందుమిత్రులను పలకరించారు.ఆయన చూపించిన ఆదరాభిమానాలకు అందరు ముగ్దులైనారు.అలాగే వేములపాడు పంచాయతీకి చెందిన బీదకుటుంబానికి పెళ్ళికానుకకింద 10వేల రూపాయల ఆర్దికసాయరేసాయం అందజేశారు.అదేగ్రామస్తుడు చేవూరి సుబరాయుడు అనారోగ్యంతో బాదపడుతున్నాడని తెలుసుకొని ఆరోగికి 10వేలు అందించాడు.కమ్మవారిపాళెంకు చెందినకరణం రమేష్ భార్య అనారోగ్యంతో బాదపడుతున్న సందర్భంలో పదివేలు సాయంచేశాడు.కరంటుషాక్‌కు గురై గేదెలు మృతిచెంది జీవనాదారం కోల్పోయిన బండ్లమూడి మోహన్‌కు 10వేల రూపాయల సాయం చేశాడు. రెండవవిడతలో మరింతగ సంజీవనీరధం వైద్యసేవలు మండలంలో వుంటాయని కావున గమనించాలని నిర్వాహకులు తెలిపారు.

జూలై 1న బెస్ట్ డాక్టర్ అవార్డుల ప్రధానం

నెల్లూరు జూన్ 29, ప్రభాతవార్త నగరంలోని స్థానిక పురమందిరంలో డాక్టర్స్‌డే 2023 వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని సృజన సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు దగ్గుపాటి రాధాకృష్ణ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా నగరంలోని వివిధ వైద్య విభాగాలకు చెందిన పదిమంది వైద్య నిపుణులను బెస్ట్ డాక్టర్ అవార్డుతో ఘనంగా సత్కరిస్తున్నట్లు వెల్లడించారు. సభా కార్యక్రమానికి మునుపు, తదుపరి పలురకాల శాస్త్రీయ, జానపద, సినీ నృత్య ప్రదర్శనలు, కవి సమ్మేళనం, సినీగీతాలు ఉంటాయన్నారు. ప్రాణ దాతలైన డాక్టర్లకు జరిగే సత్కారాలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, ఔత్సాహిక గాయనీ గాయకులు, నృత్యకళాకారులు, కవులు పూర్తి వివరాల కోసం 7893847709లో సంప్రదించవచ్చన్నారు. మన హాస్పిటల్ నుంచి విడుదల చేసిన ఆ ప్రకటనలో రాధాకృష్ణ తెలిపారు.